క్లుప్తంగా

1 నుంచి బాలోత్సవ హంగామా

కడప కల్చరల్ : కడప బాలోత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో వేసవి హంగామాను మే 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నామని గౌరవ అధ్యక్షులు నాగముని రెడ్డి , అధ్యక్షులు గుర్రాల గోపాల్ తెలియచేశారు. యేటా వేసవి సెల వుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సంవత్సరం 6వ తరగతి నుంచి 10 వ తరగతి చదువుతున్న పిల్లలతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టనున్నట్లువారు తెలిపారు. ఈ మేరకు ప్రత్యేకంగా బాలల కోసం వినోద కార్యక్రమాలను రూపొందించామన్నారు. ఈ బాలోత్సవంలో చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, పాటలు నేర్పించడంతోపాటు సైన్స్ ప్రయో గాలు, కథలు, మ్యాజిక్ లాంటి అనేక కార్యక్ర మాలు ఉంటాయన్నారు. పిల్లల అభిరుచిని, నైపుణ్యాన్ని మెరుగుపరిచే విధంగా ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక అన్న మయ్య సర్కిల్లోని మునిసిపల్ మెయిన్ స్కూ లులో ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆసక్తి గల విద్యార్థులు కార్యక్రమ ప్రతినిధు లను 9849496545 /9392661674 నెం బర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవా లన్నారు.

అన్నదానం

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: అన్నదానం పుణ్యకా ర్యమని హెల్పింగ్ టూ వర్స్ ప్యూర్ పీపుల్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు నగర శివా ర్లలోని రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఆ సేవా సం స్థ ప్రతినిధులు తోట శివకుమార్, సాయి కుమార్, డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ దాతల సహకారంతో పేద ప్రజలను ఆదుకు నేందుకు ముందుకు వెళతామన్నారు. గాలి వీడు గ్రామానికి చెందిన చిన్న కోట్ల పురు షోత్తం కుమారుడు నిశ్చల్ జన్మదినం సం దర్భంగా తమ సేవా సంస్థ ద్వారా అన్నదానం చేయడానికి ముందుకు రావడం సంతోషకర మన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు సుధీర్, దుశ్యంత్ రాయల్ తది తరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



పురోహితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న విజయభట్టర్

కడప కల్చరల్ : కడపకు చెందిన పేద అర్చక పురోహితుడు శ్రీయపురాజు మహానందికి కడప జిల్లా విశ్వ హిందూ పరిషత్ అర్చక పురోహిత విభాగం, కడప జిల్లా అర్చక పురో హిత సమైక్య అధ్యక్షుడు విజయ్ బట్టర్ ఆర్థికసాయం చేశారు. శనివారం తీవ్ర అనారో గ్యంతో జయాదిత్య న్యూరో ఆసుపత్రిలో చికి త్సపొందుతున్న పురోహితుడు మహానందికి ఆయన సంఘంసభ్యులతో కలిసి వెళ్లి పరా మర్శించారు. ఆయన సతీమణికి సంఘం తరుపున రూ. 10 వేల ఆర్థికసాయం చేశా రు.ఈ కార్యక్రమంలో సాగర్ శర్మ, ప్రభాకర్ శర్మ, సుధాకర్ శర్మ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: నిరుద్యోగులు ఐక్యం గా రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివ కుమార్ తెలిపారు. శనివారం నగరంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిలను డీఎస్సీకి అనర్హులు చేసే నిబంధనలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీలో 45 శాతం, 50 శాతం మార్కులు ఉండాలి అనే నిబంధనను తొలగించి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సైతం 40 శాతానికి అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు. సిలబస్ విస్తృతి రీత్యా అభ్యర్థులకు ప్రిపరేషన్ కు 90 రోజులు సమయం ఇవ్వాల న్నారు. దాదాపు 55 పుస్తకాలు రివిజన్ చేసుకో డానికి కూడా ప్రభుత్వం ఇచ్చిన సమయం సరి పోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డీఎ స్సీకి అప్లై చేసుకోడానికి ఇచ్చిన వెబ్ సైట్స్, టోల్ ఫ్రీ నెంబర్లు ఏమీ పని చేయడం లేదన్నారు. అనేక మందికి ఎడిట్ ఆప్షన్, సబ్జెక్టు చూపించడం లేదని అన్నారు. తక్షణమే సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశం లో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

మే డే జయప్రదం చేయాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: జిల్లా వ్యాప్తంగా మే 1న నిర్వహించే మే డే వేడుకలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని సీఐ టీయూ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 మండలాల్లో జెం డాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. పలు ప్రాం తాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ టీయూ జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెం కటసుబ్బయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోపి, పవన్, కొండయ్య పాల్గొన్నారు.

ఉగ్రవాదం సమూలంగా నశించాలి



కడప నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వాసులు

కడప కల్చరల్ : దేశంలో శాంతి, సామరస్యాలు, ప్రేమ, ఐక్యత మాత్రమే అభివృద్ధి కావాలని, ఉగ్ర వాదం సమూలంగా నశించాలని కడప మేత్రాసన బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ సగినాల పాల్ ప్రకాష్ అన్నారు. శనివారం ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో జమ్మూ కశ్మీర్ లో జరిగిన దాడిని నిరసిస్తూ మర ణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని, క్షతగాత్రు లకు త్వరలో స్వస్థత కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్యాండిల్స్ వెలిగించి నివాళుల ర్పిస్తూ మహావీర్ మీదుగా చర్చి వరకు ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శాంతి ప్రేమ సోదర భావం కలిగి అన్యో న్యంగా సంతోషంగా జీవించేందుకు కుటుంబ ప్రార్థ నలు ఎంతో ముఖ్యమన్నారు. పిల్లలను భయభక్తు లతో దేవునిపై విశ్వాసం పెరిగేలా ప్రేమ, శాంతి, జాలి, కరుణ, దయ బోధించాలన్నారు. సాతాను చర్యల్లో భాగంగానే ఇలాంటి ఉగ్రవాద సమస్యలు తలెత్తుతుంటాయని తెలిపారు. ప్రజలు సోదర భావంతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న గురువులు వికర్ జనరల్ రెవరెండ్ ఫాదర్ తలారి బాలరాజు, మేత్రాసన కోశాధికారి సంబటూరు సురేష్, పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఎండి ప్రసా దరావు, పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ ఏసు వరప్రసాద్, డాన్ బోస్కో గురువులు, ఆరోగ్యమాత మదర్ సరేనా, మదర్లు, సహాయ డైరెక్టర్ పిల్లి మహేష్, బిషప్ సెక్రటరీ లూర్దురాజు, సగిలి థామస్, మధు కుమార్, మహేష్, జ్యనేస్, మరియా జోసెఫ్ పీటర్, ప్రేమ కుమార్, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

జిల్లాలో తనిఖీలు

కడప అర్బన్: పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యం లో జిల్లాలో పోలీసులు ముమ్మరంగా తనిఖీ లు నిర్వహించారు. ఆయా పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బృందాలతో చెకింగ్‌లు చేశారు. ఆర్టీసీ బస్టాం డ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిలు, హోటళ్లలో సోదాలు చేశా రు. బస్సులు, రైళ్లు, కార్లను తనిఖీ చేశారు.



బస్సులో తనిఖీ చేస్తున్న పోలీసులు

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

కడప కార్పొరేషన్: విద్యుత్ వినియోగదారుల సౌక ర్యార్థం ఆదివారం సెలవు అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథాతథంగా పనిచేస్తాయని విద్యుత్ శాఖ పర్యవే క్షక ఇంజినీరు ఎస్. రమణ ఒక ప్రకటనలో తెలి పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృ ద్ధికి సహకరించాలని కోరారు.

నేడు నవ్య కళానికేతన్ ఉత్సవాలు

కడప కల్చరల్ : శ్రీ నవ్య కళానికేతన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక వైఎస్సార్ ఆడిటోరియంలో నిర్వహించ నున్నట్లు వైఎస్‌ఆర్ సాంస్కృతిక విభాగం కడప నగర అధ్యక్షుడు వైఎస్ సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందజేయను న్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంపీ రామ చంద్రారెడ్డి, కడప నగర మేయర్ సురేష్‌బాబు, మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్‌బాషతోపాటు పలువురు కార్పొరేటర్లు, జిల్లా, నగర అనుబంధ విభాగాల నాయకులు హాజరవుతారన్నారు. కళాకా రులు, కళాభిమానులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మజ్జిగ పంపిణీ

కడప కోటిరెడ్డిసర్కిల్: ఎండ వేడిమిని దృష్టిలో పెట్టుకుని రైలు ప్రయాణీకులకు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ పర్యవేక్షణలో రైల్వే పార్శల్ విభాగానికి చెందిన జియా–జోయా ట్రేడర్స్ సిబ్బం ది మజ్జిగ బాటిళ్లను పంపిణీ చేశారు. జనార్దన్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగిన తరుణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రైల్వే పార్శల్ విభాగ ప్రతినిధులను అభినందించారు. ఇలాంటి సేవలు అందించేవారు కడప రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ అధికారులను సంప్రదించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత

కడప ఎడ్యుకేషన్: సామాజిక సేవ స్ఫూర్తిని పెం పొందించడమే ఎన్.ఎస్.ఎస్. లక్ష్యం అని వైవీయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.కె.శ్రీ నివాస రావు అన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవ పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో విశ్వ విద్యాలయం హాస్టల్ సముదాయంలోని ముళ్ల మొక్కలను తొల గించారు. ×స్వచ్ఛత హి సేవ కార్యక్రమంగా భాగం గా పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నామన్నారు. అందరూ కలసి ప్లాస్టిక్ కవర్స్, వేస్ట్ వాటర్ బాటిళ్లను సేకరించి కాల్చి వేశారు. చెట్లకు పాదులు తీసి నీళ్లు పట్టారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆర్థికసాయం

కడప కల్చరల్ : కడప నగర పాలక సంస్థకు చెందిన నకాష్ ఉర్దూ ఉన్నత పాఠశాలలోని పదవ తరగ తితో ప్రతిభ చూపిన విద్యార్థులకు దాతలు ఆర్థికసాయం అందజేశారు. తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు పి.మన్సూర్ అలీఖాన్ శని వారం పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాల స్థాయిలో మొదటిస్థానం సాధించిన షేక్ రూబియాకు రూ. 10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన షేక్ సుభానికి రూ. 5 వేలు, మూడవస్థానం సాధించిన షేక్ సల్మాన్‌కు రూ. 3 వేలు బహుమతిగా అందజేశారు. తమ పాఠ శాల విద్యార్థి వంద శాతం ఫలితాలు సాధించినం దుకు ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయు రాలు బేగం ఖాద్రి, పీఎంటీ చైర్మన్ గౌస్‌బాష, ఉపా ధ్యాయులు అన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు

కడప ఎడ్యుకేషన్: కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కెఎస్‌ఆర్‌ఎం ఇం జనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎన్. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంబీఏ విద్యార్థు లకు 'పైథాన్‌లో ప్రోగ్రామింగ్ పై' ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంబీఏ శాఖ విభాగాధిపతి డాక్టర్ పి సరిత ఆధ్వర్యంలో శనివారం ప్రారంభ మైంది. ఈ సందర్భంగా డా.ఎన్. నారాయణ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో అభివృద్ధి చెం దుతున్న ట్రెండింగ్ ప్రోగ్రామింగ్ భాష ׀పైథాన్׀ అన్నారు. విద్య, వైద్యం, హెల్త్ కేర్, బ్యాంకింగ్, మల్టీమీడియా, ఎంటర్టైన్మెంట్ రంగాలలో అన్ని రకాల సాఫ్ట్‌వేర్‌లను అభివృద్ధి చేయడానికి ఇది ఉప యోగపడుతుందన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యనారాయణ

కడప ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ అధ్యాపకులు విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఇంటర్ డీఐఈఓ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెమిడియల్ క్లాసుల నిర్వహణలో భాగంగా శనివారం ఆయన కడపలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ హబీబుల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చెప్పలి రాజారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

కడప కార్పొరేషన్: కడప జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ మహిళలకు గ్లామ్ అండ్ గ్లో బ్యూటీ ట్రైనింగ్ అకాడమీ వారి ఆధ్వర్యంలో బ్యూటీషన్ కోర్సులో 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని ఆ అకాడమీ మేనేజర్ ఆధ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల బ్యూటీషియన్ కోర్సు కు విద్యార్హత 5 తరగతి పాసై ఉండాలని అన్నారు. వివరాల కోసం 95736 06770, 63007 98090 నంబర్లను సంప్రదించాలని కోరారు.

పాలనా సంస్కరణల పేరుతో అన్యాయం

– జెడ్పీ ఉద్యోగుల ధర్నా

కడప సెవెన్‌రోడ్స్ : పాలనా సంస్కరణ పేరులతో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 35 వల్ల ఎం పీడీఓ పదోన్నతుల్లో అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు అన్యాయం జరుగుతోందని ఏపీ పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లంకా మల్లేశ్వర్‌రెడ్డి, సి.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఇందుకు నిరసనగా శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఫీడర్ క్యాటగిరిని బట్టి ఎంపీడీఓ పదోన్నతులో తమకు 34 శాతం కేటాయించే వారని పేర్కొన్నారు. అలాగే ఈఓ పీఆర్‌అండ్‌ఆర్‌డీలకు 33 శాతం, డైరెక్ట్ నియామకాల కింద 30 శాతం, ఇతరులకు మూడు శాతం అవకాశం ఉండేదన్నారు. సంస్కరణ పేరుతో ప్రస్తుతం ఎంపీడీఓల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాను రద్దు చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే జీఓ నెం. 35ను సవరించి పదోన్నతి కోటాను 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ పరిపాలన అధికారులు విజయభాస్కర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మధుసూదన్, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఘనంగా శనిత్రయోదశి పూజలు

కడప కల్చరల్ : శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనేశ్వర స్వామికి ప్రత్యేక మైన తైలాభిషేకం నిర్వహించారు. గ్రహాలన్నీ ఆదిదేవత శ్రీ విజయదుర్గమ్మ ఆధీనం లో ఉంటాయన్న విశ్వాసంతో ఈ పూజలు చేప ట్టారు. శని త్రయోదశిని పురస్కరించుకుని చేసిన ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తైలా భిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు సుధా మల్లికార్జునరావు, అనంతరం ఆలయ నిర్వా హకులు దుర్గా ప్రసాద్ భక్తులతో కలిసి శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకం, అర్చనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెం దిన భక్తులు పాల్గొన్నారు.

ఆర్కే నగర్‌లో..

స్థానిక రామకృష్ణనగర్‌లోని శ్రీ శనీశ్వరస్వామి ఆలయంలో శనివారం శని దేవునికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులను స్వయంగా స్వామి మూల విరాట్‌కు తైలాభిషేకం చేసేందుకు అవ కాశం కల్పించారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆర్కే నగర్‌లో పూజలందుకుంటున్న శనీశ్వరస్వామి

మార్కెట్‌యార్డులో సమస్యలను పరిష్కరించాలి

కడప అగ్రికల్చర్: కడప మార్కెట్ యార్డులో సమస్యల పరిష్కారానికి శనివారం పసుపు కొను గోలు దారులు, కమీషన్ ఎంజెట్లు మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులతో ఆయన కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సంద ర్భంగా పసుపు కొనుగోలుదారులు, కమీషన్ ఎం జెట్లు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ముఖ్యం గా మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం అసలు లేవన్నారు. మార్కెట్ యార్డుకు పసుపును తీసుకు వచ్చే రైతులు, హామాలీలు, యార్డులో పనిచేసే కూలీలు మంచినీటికి చాలా ఇబ్బంది పడుతున్నా రన్నారు. అసలే వేసవికాలం కావడంతో మంచినీ టికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. దీంతోపాటు మరుగుదొడ్లు లేక మరింత ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఉన్న మరుగుదొడ్లు రోడ్డు వైడింగ్‌లో పోయాయని, నూతన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మార్కెట్‌యార్డులో వీధి దీపాలు వెలగడం లేదని రాత్రి 7 గంటల దాటితే యార్డు అంతా అంధకారంలో ఉండాల్సి వస్తోంద న్నారు. ఆ సమయంలో పసుపు, వేరుశనక్కాయలు తూకాలు వేసుకోవాలంటే చాలా కష్టంగా ఉందని తెలిపారు. సంబంధిత సమస్యలపై స్పందించిన జేడీ రామాంజనేయులు మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు కార్యదర్శి సుజాత, సూపర్‌వైజర్ గంగన్న, ద కడప టర్మరిక్ అసోసియేసన్ అధ్యక్షులు రామక్రి ష్టారెడ్డి, అసోసియేషన్ కోశాధికారి గుర్రం కొండ మహేష్, అసోసియేషన్ సభ్యులు మన్మథరెడ్డి, చం ద్రప్రకాష్ చోప్రా, బాబూలాల్ చోప్రా, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ జవహర్‌లాల్ చౌదరి, నర సింహులు, సుబ్బారెడ్డి, రెడ్డెయ్య పాల్గొన్నారు.



జేడీతో చర్చిస్తున్న పసుపు కొనుగోలుదారులు, కమీషన్ ఎంజెట్లు, నాయకులు

వన్య ప్రాణుల సంరక్షణలో పశు వైద్యుల పాత్ర కీలకం

కడప అగ్రికల్చర్: వన్య ప్రాణుల సంరక్షణలో పశు వైద్యుల పాత్ర ఎంతో కీలకం అని జిల్లా అటవీశాఖ అధికారి వినీత్‌కుమార్ పేర్కొ న్నారు. శనివారం ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శారదమ్మ ఆధ్వర్యంలో కడపలోని వీపీసీలో పశు దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా నంది విగ్రహానికి పూలమాలలు వేసి అభివందనాలు చేశారు. అనంతరం పశు ఆరోగ్యం.. ప్రజల ఆరోగ్యం అన్న విషయంపై పశు వైద్యులందరూ సమన్వ యంతో పనిచేసి పశు సంపద సురక్షితంకు కృ షి చేయాలన్నారు. పశువులతో అనుబంధం ప్రజల్లో ఎక్కువగా ఉందని, మారుతున్న కాలా నుగుణంగా పశు వైద్యులు పాత్ర, వారి సేవ చాలా గొప్పగా ఉండాలన్నారు. అనంతరం సీనియర్ పశువైద్యులైన డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ లావణ్యలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, కడప వీపీసీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య, రంగస్వామి, ఏడీఏలు రాజశేఖర్, వెంకటసుబ్బయ్య, శ్రీధర్ లింగారెడ్డి, శివరామిరెడ్డి, మారుతిప్రతాప్, అనుపమ, స్వాతి, మాధవి, లీలాస్వర్ణ, ప్రమో ద్, ఈశ్వర్‌ప్రసాద్, శివశంకర్, నేతాజీ, సుబ్బ రాయుడు, జేవీఓ రాజశేఖర్, కిషోర్, సరిత, నశ్రీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కుక్కకు సూది వేస్తున్న జిల్లా ఫారెస్టు అధికారి వినీత్‌కుమార్

మద్యం వ్యసనం నుంచి విముక్తి పొందాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: వైఎస్సార్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కేర్ కార్యక్ర మంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెం ట్ రవికుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మద్యం తాగడం వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

జిల్లాలోని వివిధ గ్రామాలలో ర్యాలీ నిర్వహించి మద్యం మానేయాలనే సంకల్పం తీసుకునేలా ప్రజ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కడప నగరంలోని ఉన్న డ్రగ్స్ డీ–అడిక్షన్ సెంట ర్‌ను సందర్శించి, అక్కడ ఉన్న వ్యసన బాధితుల్లో అవగాహన పెంపొందించి, వారికి మానసిక మద్దతును అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

కడప ఎడ్యుకేషన్: యోగివేమన విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో కడప జిల్లా కబడి అసోసియే షన్ ఆధ్వర్యంలో ఎన్నికైన బీచ్ కబడి పురుషుల ఉమ్మడి కడప జిల్లా జట్టును శనివారం అభినందిం చారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ యోగి వేమన యూనివర్సిటీ ప్రెసిడెంట్ గురు శేఖర్, వైస్ ప్రెసిడెంట్ రామ్ నాయక్, పీడీ ట్రెజరర్ కొండయ్య, డీఎస్సీ కబడ్డీ కోచ్ ఆర్ వి శ్రీధర్ పాల్గొన్నారు.

ఏఎఫ్‌యూలో శిల్పకళా దినోత్సవం

కడప ఎడ్యుకేషన్: అంతర్జాతీయ శిల్పకళా దినోత్సవం సందర్భంగా శనివారం డాక్టర్ వైఎస్ ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, కల్చరల్ విభాగం విద్యార్థుల కళా ప్రదర్శ నను ఘనంగా నిర్వహించింది. విద్యార్థుల శిల్పకళా ప్రతిభను ఉద్ఘాటిస్తూ, కళాకృతుల ప్రద ర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్ విద్యార్థుల శిల్ప ప్రదర్శనను అభినందిస్తూ, ×ఈ వేడుక ద్వారా విశ్వవిద్యాలయం సృజనాత్మ కతను ప్రోత్సహించడంలో, భవిష్యత్ కళాకారులను ప్రేరేపించడంలో , శిల్ప కళా రంగానికి మద్దతు ఇవ్వడంలో తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. ఈ సందర్భంగా ఉన్నత ప్రదర్శనకు ఏర్పాట్లు చేసిన శిల్పకల విభాగ అధ్యాపకులను వీసీ అభినందించారు.

చిత్రాలు సమాజానికి స్ఫూర్తిగా ఉండాలి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులు రూపొందించిన చిత్రాలు సమాజానికి స్ఫూర్తిగా ఉండాలని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వీసీ ఆచార్య విశ్వనాథకుమార్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్. వైఎస్సార్ వర్సిటీ లో అప్లైడ్ ఆర్ట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల చిత్ర కళా ప్రద ర్శన ఘనంగా జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తాము రూపొందించిన కళా చిత్రా లను ప్రదర్శించారు. సీఆర్ఐ సంస్థల అధినేత సునీల్ జయంత్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులను అభి నందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి జయచంద్ర రావు, అధ్యాపకులు మాస్టర్ క్రాంతి కుమార్, శివయ్య, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులు సామగ్రిని వినియోగించుకోవాలి

కడప ఎడ్యుకేషన్: జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి హిదాయతుల్లా రూట సంఘం ఆధ్వర్యం లో రూపొందించిన గణిత విద్యా బోధన సామగ్రిని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా బోధన సామగ్రి ఆకర్షణీయంగా, సమగ్ర భరితంగా ఉందని కొనియాడారు. మైనారిటీ విద్యార్థులు ఈ సామగ్రిని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం మైనారిటీలకు సముచిత స్థానం ఇస్తుందని వారి విద్యా, ఉపాధి శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని తెలిపారు. ఇం దులో భాగంగానే ఉచిత డి ఎస్ సి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం రూట కడప జిల్లా శాఖా ఆధ్వర్యంలో నూతన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి హిదాయతు ల్లాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర డెర్ని కమిటీ చెర్మన్ హాజి అబ్దుల్ హకీమ్, కో చెర్మన్ సయ్యద్ సిరాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుబేర్ అహ్మద్, రాష్ట్ర సమన్వయకర్త అయూబ్, ఉపాధ్యాయులు ఖాజా పీర్, కటిక జుబేర్ పాల్గొన్నారు.